అవగాహన సదస్సులో మాట్లాడుతన్న సివిల్ జడ్జి శ్యాంసుందర్

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

చిలుకూరు, జూలై10 : ప్రజలందరూ తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంపొందిచుకోవాలని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె. శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని ఆచార్యులగూడెంలో మండల లీగల్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడారు. గృహ హింస నుంచి మహళలను రక్షించే చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళల కోసం చేసిన చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టం ముందు అందరూ సమానులేనని అన్నారు. ఆధునిక టెక్నాలజీతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, తాసీల్దార్ ధ్రువకుమార్, ఎస్ఐ రాంబాబుగౌడ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిరెడ్డి, మంద వెంకటేశ్వర్లు, మురళి, జానిపాషా,

దొడ్డా శ్రీధర్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు: గుంటిపల్లి లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నిడమనూరు, జూలై 10 : పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుంటిపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిమాచల్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధినేత మేరెడ్డి కేశవరెడ్డి సొంత గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. గ్రామాల సమగ్రాభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకొచ్చి సహకరించాలన్నారు. పలువురు గ్రామ మహిళలు ఎమ్మెల్యే ను కలిసి తమ గ్రామానికి బస్సు సౌకర్యం లేదని, బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఫోన్ కాల్ చేసి బస్సు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేయాలని కోరా రు. అనంతరం మేరెడ్డి కేశవరెడ్డి పూలమాల, శాలువాతో ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు యడవల్లి రంగశాయిరెడ్డి, మేరెడ్డి వెంకట్‌రాహుల్ రెడ్డి, అంకతి సత్యం, పంచాయతీ రాజ్ ఏఈ వరలక్ష్మి, నూకల వెంకట్‌రెడ్డి, అంకతి వెంకటరమణ, యూత్ నాయకుడు మేరెడ్డి వెంకట్‌వివేక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రూపని కృష్ణయ్య, మాజీ సర్పంచులు మేరెడ్డి వెంకట్ రెడ్డి, సిరిశాల మల్లేశ్, యాకూబ్ అలీ, సైదాచారి, మర్రి మల్లయ్య, అనుముల పద్మనాభం, బొబ్బ రాజిరెడ్డి, కట్టా వెంకట్‌రెడ్డి, సిరిశాల యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, రూపని వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

విద్యార్థినికి అభినందన

హాలియా: హాలియా పట్టణానికి చెందిన మిట్టపల్లి భావనకు ఇటీవల విడుదల చేసిన గేట్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో 130 వ ర్యాంక్ సాధించింది. దాంతో ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి బుధవారం హాలియాలో భావనను, ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు.

చిలుకూరులో మొక్కలు పంపిణీ చేస్తున్న అధికారులు

ప్రతి ఇంట్లో మొక్కలు నాటి సంరక్షించాలి

● మండల ప్రత్యేకాధికారి రూపేందర్ సింగ్

చిలుకూరు, జూలై 10 : ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా తమ ఇండ్లల్లో మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి, మండల ప్రత్యేకాధికారి రూపేందర్‌సింగ్ అన్నారు. బుధవారం చిలుకూరులో నిర్వహించిన వన మహోత్సవంలో ఆయన పాల్గొని ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాబు, ఏపీఓ నిర్మల, గ్రామ కార్యదర్శి షరీఫొద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ధర్మయ్యగౌడ్ పాల్గొన్నారు.



మాజీ ఎంపీటీసీ రాచకొండ గీతాసురేష్ దంపతులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు

మాజీ ఎంపీటీసీకి గ్రామస్తుల సన్మానం

అర్వపల్లి, జూలై10 : పర్సాయపల్లి మాజీ ఎంపీటీసీ రాచకొండ గీతాసురేశ్ తన పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడతానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పి.యుగంధర్, మిర్యాల వెంకన్న, అంకిరెడ్డి లింగయ్య, కొప్పు శారద, ప్రభాకర్, బానోతు శ్రీను, కీర్తి చిట్టిబాబు, ఉపేందర్, యాదగిరి, రాజా పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★నల్లగొండలో కలెక్టరేట్ దగ్గర డైట్ కాలేజ్ ఎదురుగా 282 గజాల కమర్షియల్ ప్లాటు అమ్మబడును. సంప్రదించగలరు. సెల్: 9912738000, 7780727743.
NT-323532

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | రామన్నపేట : 9182777638

కార్మికులకు పని కల్పించడమే ఉపాధి హామీ లక్ష్యం

● డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు

ఉపాధిహామీ సామాజిక తనిఖీ ఓపెన్‌ఫోరంలో పాల్గొన్న అధికారులు

పాలకవీడు, జూలై 10 : గ్రామాల్లో కార్మికులకు పని కల్పించడం ద్వారా వలసలను నిర్మూలించడమే ఉపాధిహామీ పథకం లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఉపాధిహామీ మూడో విడుత సామాజిక తనిఖీ ప్రజావేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ పథకం ప్రతిఫలాలు వినియోగదారుడికి చేరేలా బాధ్యులు పనిచేయాలని సూచించారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో 2023-24 సంవత్సరంలో ఉపాధి కూలీలకు రూ.2,61,83,612ను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. పలు గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు 10 శాతం మాత్రమే బతికి ఉన్నాయని ఆయా గ్రామాల ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. పలు గ్రామాల్లో మస్టర్లలో సంతకాలు లేకపోవడం, డిమాండ్ లేకుండా పనుల నిర్వహణ, జాబ్‌కార్డులు అప్‌గ్రేడ్ చేయకపోవడం వంటి లోపాలను గుర్తించినట్లు చెప్పారు. పలు గ్రామాల్లో రూ.3,39,216 రికవరీకి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంబుడ్స్‌మెన్ లచ్చీరాంనాయక్, ఎంపీడీఓ లక్ష్మి, ఏపీఓ రాజు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

చింతలపాలెం, జూలై 10 : ఆంధ్రా ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బుధవారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన జగన్నాథం శ్రీనివాస్‌రావు దొండపాడు గ్రామంలో 3 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి తన ప్యాసింజర్ ఆటోలో తరలిస్తుండగా దొండపాడు గ్రామంలోని బొమ్మల సెంటర్ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. దాంతో పాటు జగ్గయ్యపేటకు చెందిన సాలె శశాంక్ దొండపాడు నుంచి రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. వీరంతా కోళ్ల ఫామ్‌లకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారని తెలిపారు. పట్టుబడిన ఇరువురు నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు కునికిపాడులోని రామాంజనేయులుకు చెందిన కోళ్ల ఫారం వద్దకు వెళ్లి తనిఖీ చేయగా 12.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం లభించాయని చెప్పారు. ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక సాయం

గరిడేపల్లి, జూలై 10 : మండలంలోని పానుగోడు గ్రామానికి చెందిన జోగు పిచ్చిరెడ్డి 36వ వర్ధంతి సందర్భంగా జేపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తండ్రిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు చెందిన వీర మళ్ల శిరీష, మిడసనమెట్ల అరుణకు రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. వీటిని బుధవారం ఇన్‌చార్జి ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగు సరోజినీ పిచ్చిరెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ జోగు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి అరవిందరెడ్డి, ఎంపీఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

'మెగా డీఎస్సీని ప్రకటించాలి'

అనంతగిరి, జూలై10: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు పుల్లయ్య గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. నిరుద్యోగులకు ప్రభుత్వం మాట ఇచ్చి తప్పడం సరికాదన్నారు. ప్రస్తుత డీఎస్సీని రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచాలని సూచించారు. డీఎస్సీ రద్దుకోరుతూ ఆందోళన చేస్తున్న యువకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

మాదక ద్రవ్యాల నిరోధానికి సహకరించాలి : డీఎస్పీ

కోదాడ రూరల్, జూలై10: కోదాడ ప్రాంతానికి గంజాయి, మాదక ద్రవ్యాలు రాకుండా పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పట్టణ ప్రజలు, యువత సహకరించాలని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి కోరారు. బుధవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో పట్టణ, పరిసర ప్రాంతాల అన్ని కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి బుధవారం పోలీసుల అధ్వర్యంలో మత్తు పదార్థలపై విద్యార్థులకు అవగాహన కలిస్తారన్నారు. ప్రతి విద్యాసంస్థలో మాదక ద్రవ్యాల వ్యతిరేక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలుపాలని కోరారు. సమావేశంలో పట్టణ సీఐ రాము, రూరల్ సీఐ రంజి తారెడ్డి పాల్గొన్నారు.

జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో అర్వపల్లి వాసికి స్టేట్‌ర్యాంకు

వెంకటేశ్వర్లు

అర్వపల్లి, జూలై 10 : మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన తండు వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్ ఫలితాల్లో జువాలజీ విభాగంలో స్టేట్ ర్యాంక్ సాధించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతడికి జువాలజీలో 361.82 మార్కులు వచ్చాయి. 2019లో నిర్వహించిన గురుకుల రాత పరీక్షలో టీజీటీలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్, పీజీటీలో స్టేట్ ఫోర్త్ ర్యాంక్ సాధించాడు. ప్రస్తుతం అతను నాగారం బీసీ గురుకులం జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ కుమారుడిని చదివించగా.. వెంకటేశ్వర్లు జూనియర్ లెక్చరర్ ఉద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా గోరింటాకు సంబురాలు

సంబురాల్లో పాల్గొన్న మహిళలు

మఠంపల్లి, జూలై 10 : ఆషాడమాసం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో మహిళలు గోరింటాకు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వాసవీ కన్యకా పరమేశ్వరి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా సంఘం కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కుక్కడపు సంధ్యారాణి, ఉపాధ్యక్షురాలిగా చేదెళ్ల స్వాతి, ప్రధాన కార్యదర్శిగా వంగవీటి భూలక్ష్మి, కోశాధికారిగా కొత్త శ్యామల, సెక్రటరీగా వంగవీటి పద్మావతి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కోదాడ వాసవీ క్లబ్‌కు ఇంటర్నేషనల్ స్టార్‌క్లబ్ అవార్డు



అవార్డు అందుకుంటున్న క్లబ్ అధ్యక్షుడు నాగరాజు

కోదాడటౌన్, జూలై 10 : కోదాడ వాసవీక్లబ్‌కు ఇంటర్నేషనల్ స్టార్‌క్లబ్ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలులో జరిగిన వాసవీ క్లబ్ అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంగవీటి నాగరాజు అవార్డు అందుకున్నారు. క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు అవార్డును అందించారు. అవార్డు అందుకున్న నాగరాజును వాసవీక్లబ్ 104 గవర్నర్ రాచర్ల కమలాకర్, ఐఆసీ వంగవీటి వెంకటగురుమూర్తి, కోదాడ క్లబ్ సెక్రటరీ చిత్తలూరి భాస్కర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, పట్టణ ప్రముఖులు అభినందించారు.

ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం

● ఉద్యానవన డివిజన్ అధికారి స్రవంతి

ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న స్రవంతి

తిరుమలగిరి, జూలై 10 : నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటను సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి స్రవంతి అన్నారు. బుధవారం మండలంలోని తొండ గ్రామంలో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతుల తోటలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పంటలకు కూలీల ఖర్చులు తక్కువ, కోతుల బెడద ఉండదని అన్నారు. తుంగతుర్తి డివిజన్‌లో మార్చి వరకు 1560 ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు సాగు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జూనియర్ మేనేజర్ శశికుమార్, ఫీల్డ్ క్షేత్ర సహాయకులు రంగు ముత్యంరాజు, నాగరాజు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

పటేల్ రమేశ్‌రెడ్డికి ఘన స్వాగతం

కార్యక్రమంలో మాట్లాడుతున్న పటేల్‌రమేశ్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జూలై 10 : రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన పటేల్ రమేశ్‌రెడ్డి బుధవారం సూర్యాపేటకు రాగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, ఎడ్ల గంగాభవాని, నాయకులు డాక్టర్ వూర రామ్మూర్తియాదవ్, పెద్దిరెడ్డి రాజా, ముదిరెడ్డి రమణారెడ్డి, ధరావత్ వెంకన్న, గట్టు శ్రీనివాస్, గట్టు జ్యోతి, పటేల్ లావణ్య, వెలుగు వెంకన్న, దేవేందర్, ఫారూక్ పాల్గొన్నారు.

నల్లగొండ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజశేఖర్‌రెడ్డి

సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : సీఐ రాజశేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జులై 10 : సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం బుధవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గతంలో చేసిన తప్పులను మరల చేయకుండా ఉండాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. కొత్తగా వచ్చిన చట్టాలు కఠినంగా ఉన్నాయని తప్పు చేస్తే శిక్షణ తప్పదన్నారు. గతంలో ఉన్న నేర చరిత్రను వదిలేసి కుటుంబ సభ్యులతో సంతోషంగా మెరగాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు ఉన్నారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

నల్లగొండ రూరల్,జూలై 10: పానగల్ పంప్ హౌజ్‌లో మోటర్లు రిప్లేస్‌మెంట్ చేయనుందున పట్టణంలోని పలు ప్రాంతాలకు గురువారం నీటి సరఫరాకు అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని లైన్‌వాడ, ఆర్.పి రోడ్డు, తులసీనగర్, పద్మావతి కాలనీ, రామగిరి, గాంధీనగర్, ఆర్టీసీ కాలనీ, విద్యానగర్, పానగల్ ,లెప్రసీ కాలనీ, శేషమ్మ గూడెం, కేశరాజుపల్లి, సంజయ్ గాంధీ నగర్, అమూల్య కాలనీ, శ్రీనగర్ కాలనీ, అలివేలు మంగా కాలనీ, శ్రీరామ నగర్, రామకృష్ణానగర్, రవీంద్రనగర్, తిరుమల నగర్ ,బండారు గార్డెన్స్, గిరికబావిగూడెం ప్రాంతాలలో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

మత్తుపదార్థాల అమ్మకాలపై ఉక్కుపాదం

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ

తుంగతుర్తి, జూలై 10 : మత్తు పదార్థాల అమ్మకాలు, సైబర్ క్రైమ్స్, పీడీఎస్ బియ్యం అమ్మకాలపై ఉక్కుపాదం మోపుతామని, ఈ కేసుల్లో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. కొత్తగా నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో సైబర్ క్రైమ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మత్తు మందు అమ్మకాలు పూర్తిగా నిషేధించారని, ఎవరైనా వాటి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు ప్రజలతో మమేకమై అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఆయన వెంట సూర్యాపేట డీఎస్పీ రవి, సీఐ శ్రీనునాయక్, ఎస్ఐ ఏడుకొండలు, ఇంటెలిజెన్స్ అధికారి రవి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలి

● జేడీ వెంకటనరసమ్మ



విద్యార్థులతో మాట్లాడుతున్న జేడీ వెంకటనరసమ్మ

హుజూర్‌నగర్, జూలై 10 : ప్రభుత్వ పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని విద్యాశాఖ జేడీ వెంకటనరసమ్మ సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఆమె వెంట ఎంఈఓ సైదానాయక్, పాఠశాల హెచ్ఎం బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ

వనమహోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున వైర్‌పర్సన్ అనసూయ

తిరుమలగిరి, జూలై 10 : తిరుమలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విరివిగా మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంగటి అనసూయ కోరారు. పట్టణంలోని 9వ వార్డులో మొక్కలు నాటేందుకు అవసరమైన స్థలాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంచటం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చన్నారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

● సీఐ చరమందరాజు

సదస్సులో మాట్లాడుతున్న సీఐ చరమందరాజు

హుజూర్‌నగర్, జూలై 10 : విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండి నేరగాళ్ల వలలో చిక్కకుండా జాగ్రత్త పడాలని హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు సూచించారు. బుధవారం పట్టణంలోని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల సైబర్ నేరాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డు, ఓటీపీ వివరాల గోప్యత వంటి వాటిపై అవగాహన కల్పించారు. మెజేజ్‌లలో వచ్చే లింక్‌లపై క్లిక్ చేయవద్దని సూచించారు. లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సైబర్ మోసాలపై 1930, ఆకతాయిల వేధింపులపై 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య, కళాశాల కరస్పాడెంట్ పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ఏఆర్ ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతగా పని చేయాలి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

తాసీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూలై 10: ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ తాసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి కార్యాలయ సమయ పాలన పాటించాలన్నారు. భూ సమస్యలతో వచ్చే రైతుల ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్య పరిష్కారమయ్యే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు రిజిస్ట్రేషన్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న కార్యాలయ భవనాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, సిబ్బంది ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి : ప్రత్యేకాధికారి శ్రీదేవి

సత్యనారాయణపురంలో మొక్క నాటుతున్న ప్రత్యేకాధికారి శ్రీదేవి

త్రిపురారం, జూలై 10: పరిసరాల పరిశుభ్రతపై అధికారులు దృష్టి సారించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి, అడిషనల్ కలెక్టర్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. రానున్న వర్షాకాల వాతావరణానికి గ్రామాల్లో విష జ్వరాలు, అంటు వ్యాధులు ప్రబలుతాయని, ముందస్తు జాగ్రత్తగా మురుగు కాల్వలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని తొలగించాలన్నారు. అనంతరం సత్యనారాయణపురం అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. శనివారంలోపు మిగిలి పనులైన డోర్లు, కిటికీలు, బండల పనులు పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను చదువుపై విషయాలను అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవం సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమాల్లో తాసీ